ఏడుపాయల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు

పాపన్నపేట పోలీసుస్టేషన్ పరిశీస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

పాపన్నపేట జూలై26: ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలోని మంజీరా నదిలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పాపన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఏడుపాయల్లోని మంజీరానదిలో స్నానానికని వెళ్లి మృత్యువాత పడుతున్న భక్తుల సంఖ్య విపరీతంగా పెరిగినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇక ముందు అలా జరగకుండా పటిష్టమైన చర్యలుతీసుకుంటామని ఆయన వెల్లడించారు. పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన అమరుల స్థూపం, పరిసరాలు, కేసులు, రికార్డులను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నామని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు. దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆయన వెంట రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్సై నరేశ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి దుబ్బాక ఎమ్మెల్యే పరామర్శ

చేగుంట, జూలై 26: చేగుంట బీఆర్ఎస్ నాయకుడు పులబోయిన రవి సోదరుడు రాజు బావిలో పడి మృతి రెండు రోజుల కిందట మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి, సోమ సత్యనారాయణ, మైనార్టీ మండల నాయకుడు మమ్మద్‌ఆలీ, డిష్ రాజు ఉన్నారు.

గడప గడపకూ తపాలా సేవలు అందాలి

బుజ్రాన్‌పల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

పెద్దశంకరంపేట, జూలై 26: గడప గడపకూ తపాల సేవలు అందించాలని సంగారెడ్డి సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీస్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని బుజ్రాన్‌పల్లి గ్రామంలో తపాలాశాఖ సమీకృత సమ్మేళనంలో భాగంగా ఇంటింటికీ ప్రచార ర్యాలీ నిర్వహించారు. తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా కల్పిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విఠల్, తపాలా ఉద్యోగులు విజయ్, మానయ్య, బీరప్ప, నిరంజన్, రాఘవేందర్, సవిత తదితరులు పాల్గొన్నారు

అర్హతలున్నా.. రుణమాఫీ కాలేదు

మెదక్, జూలై 20 (నమస్తే తెలంగాణ): నాకు 1.20 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మెదక్ సొసైటీలో 2018లో రూ.20 వేల అప్పు తీసుకున్నా. ఆ తర్వాత రెన్యువల్ చేస్తూ రుణాన్ని రూ.54,500లకు పెంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పంట రుణమాఫీ జాబితాలో నాపేరు రాలేదు. దీంతో సొసైటీ, వ్యవసాయ శాఖ అధికారుల చుట్టూ తిరుగుతున్నా. నాకు మాఫీ వర్తించలేదు. నాకు రేషన్ కార్డు కూడా ఉంది. మానాన్న గొల్ల దుర్గయ్య పేరు మీద 1.30 ఎకరాల భూమి ఉంది. అన్ని అర్హతలు ఉన్నా, పంట రుణం మాఫీ కాలేదు. నేను రుణమాఫీకి అర్హుడను కానా? పంట రుణమాఫీ వర్తించకపోవడంతో ఆందోళనగా ఉంది.

- గొల్ల సిద్ధిరాములు, రైతు, సర్ధన, హవేళీఘనపూర్ మండలం

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

నర్సాపూర్, జూలై 26: ఆర్ఆర్ఆర్, కొండపోచమ్మ కాల్వ నిర్మాణంలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణం అంబేద్కర్ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె.మల్లేశం, కార్యదర్శి నాగరాజు ఉన్నారు.

ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలి

నర్సాపూర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

అల్లాదుర్గం, జూలై26: ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుభాష్ చంద్రాగౌడ్ అన్నారు. శుక్రవారం మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్, మండల అధ్యక్షుడు యాదగిరి, జిల్లా నాయకులు బ్రహ్మం, రాములు, మండల అధ్యక్షుడు నవీన్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

బిజేపీ మండల కార్యవర్గం ఎన్నిక

చిన్నశంకరంపేట, జూలై 26: బీజేపీ మండల కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు మండల అధ్యక్షుడు రాజు తెలిపారు. పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా మేడి శ్రీను, జగ్గారి, బాబు, కార్యదర్శిగా చల్లనవీన్, ఓబిసీ మోర్చా మండలాధ్యక్షుడిగా శివశంకర్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షుడు రమేశ్ ఎన్నికయ్యారు.

బడ్జెట్‌లో మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం

నర్సాపూర్, జూలై 26: రాష్ట్ర బడ్జెట్‌లో మెదక్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో బడ్జెట్‌పై బీజేపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో రాస్తారోకో చేసి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో నాయకులు రమణారావు, రాజేందర్, బుచ్చేశ్‌యాదవ్, సురేశ్, యాదగిరి, రమేశ్‌యాదవ్, నగేశ్, ఆంజనేయులుగౌడ్, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో

మెదక్ మున్సిపాలిటీ, జూలై 26: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉదయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. ఉపకార వేతనాలను పెంచాలని, వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు.

బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం

రామాయంపేట, జూలై 26: పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నాయకుల విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- గ్రామాల్లో శానిటైజేషన్ తప్పనిసరి
- పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కౌడిపల్లి: తహసీల్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

కొల్చారం: పీహెచ్‌సీలో మందుల గదిని పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీరామ్, ప్రోగ్రామ్ లధికారి నవీన్

రామాయంపేట: గ్రామస్తులను వివరాలు అడిగి తెలుసుకుంటన్న మలేరియా అధికారి, వైద్య బృందం

మనోహరాబాద్: కాళ్లకల్‌లో డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్.

రామాయంపేట/ కౌడిపల్లి/ మనోహరాబాద్/ కొల్చారం/ చిన్నశంకరంపేట/ మెదక్ అర్బన్/ నిజాంపేట/ పెద్దశంకరంపేట జూలై 26: వర్షాకాలంలో విషజ్వరాలు ప్రబలుతున్న కారణంగా గ్రామాల్లో తప్పనిసరిగా శానిటైజేషన్ చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం కౌడిపల్లి తహసీల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి, రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించి, ఎక్కడైనా భవనం ఉంటే చూసి అందులోకి మార్చాలన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి కొత్త భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. మండలంలోని దేవులపల్లిలో మురుగు కాల్వలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

నిజాంపేట: చల్మెడలో నీటి నిల్వలను తొలిగించాలని గ్రామస్తులకు సూచనలిస్తున్న ఎంపీడీవో రాజిరెడ్డి

నర్సాపూర్ మున్సిపాలిటీలోని వార్డులో పరిసరాలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

చిలిపిచెడ్‌లో మురుగు నీటిని శుభ్రం చేయిస్తున్న ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ కార్యదర్శి

మెదక్ అర్బన్: మెదక్ బస్టాండ్‌లో సౌకర్యాలను పరిశీలిస్తున్న ఆర్డీవో రమాదేవి

సుతారిపల్లిలో జిల్లా వైద్య బృందం

రామాయంపేట మండలంలోని సుతారిపల్లిలో జిల్లా వైద్య బృందం సందర్శించింది. జిల్లా మలేరియా అసిస్టెంట్ అధికారి విజయేందర్ ఆధ్వర్యంలో గ్రామాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. 20 రోజులుగా గ్రామస్తులు సీజనల్ వ్యాధులకు గురయ్యారు. దీంతో గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య బృందం గ్రామాన్ని సందర్శించి, నీటి గుంటల్లో దోమల మందును పారిశుధ్య కార్మికులతో పిచికారీ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానికులకు సూచించారు.

ప్రజలందరూ మొక్కలు నాటి సంరక్షించాలి

చిలిపిచెడ్: గౌతాపూర్ పాఠశాలలో మొక్కలు నాటుతున్న డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌రావు, మండల అధికారులు

చిన్నశంకరం పేట: స్థానిక పీహెచ్‌సీలో మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న ఎంపీడీవో దామోదర్

వెల్దుర్తి కుడిచెరువు కట్టకు ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సీఐ, గౌడసంఘం నాయకులు

- డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌రావు

చిలిపిచెడ్/చిన్నశంకరంపేట/వెల్దుర్తి, జూలై 26: ప్రజలందరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించుకోవాలని డీఆర్‌డీవో పీడీ శ్రీనివాస్‌రావు తెలిపారు. శుక్రవారం చిలిపిచెడ్ మండలంలోని గౌతాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. జిల్లాలో 32లక్షల మొక్కలు టార్గెట్‌ను పూర్తి చేస్తామన్నారు. డీఆర్‌డీఏ ద్వారా 18 లక్షలు, ఫారెస్ట్ శాఖ 10 లక్షలు, మిగితా శాఖలు టార్గెట్‌ను పూర్తి చేస్తాయన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, అధికారులతో సమావేశం నిర్వహించారు.

వెల్దుర్తిలో..

మొక్కలు నాటి, సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం వెల్దుర్తి కుడిచెరువు కట్ట వద్ద 500 ఈత మొక్కలను ఇన్‌చార్జ్ ఎంపీడీవో విఘ్నేశ్వర్, ఎస్సై విజయ్ సిద్దార్థ్, గౌడసంఘం నాయకులతో కలిసి నాటారు. రామాయంపేట ఎక్సైజ్ డివిజన్‌లో 10 వేల మొక్కలు నాటడమే లక్ష్యం కాగా ఇప్పటివరకు 5వేలు నాటామన్నారు. చిన్నశంకరంపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో కలిసి ఎంపీడీవో దామోదర్ మొక్కలు నాటారు.

రుణమాఫీపై వడ్డీ వేయడం సిగ్గుచేటు

శివ్వంపేట, జులై 26: పంట రుణమాఫీపై వడ్డీ భారం వేయడం సిగ్గుచేటని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మండిపడ్డారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్నామని గొప్పలు చెపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కొర్రిలు పెట్టిందన్నారు. ప్రభుత్వానికి రుణమాఫీపై చిత్తశుద్ధి ఉంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రైతు బంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు ములుగు నాగేశ్వరరావు, సికింద్లాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

పంట రుణమాఫీపై కళాకారులతో అవగాహన

రామాయంపేట, జూలై 26: ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పంట రుణమాఫీపై కళాకారులు వివిధ బ్యాంకుల ఎదుట అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం రామాయంపేటలోని డీసీసీబీ ఎదుట ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను పాటల రూపంలో కళాకారులు తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అనాథ చిన్నారులకు ఆధార్ నమోదు

చిన్నారులకు ఆధార్ నమోదు చేస్తున్న నిర్వాహకులు

శివ్వంపేట, జూలై 26: మగ్దుంపూర్ పంచాయతీలోని బేతని సంరక్షణాలయ చిన్నారులకు మాదాపూర్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఆధార్ నమోదు చేశారు. ఆశ్రమంలో 32మంది ఉన్నారు. వారికి ఆధార్‌కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆశ్రమ నిర్వహకులు తహసీల్దార్, ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్యపై స్పందించారు. కార్యక్రమంలో మెదక్ డీసీపీ కార్యాలయ సిబ్బంది నాగరాజు, ఆంజనేయులు, బేతని ఆశ్రమ సిబ్బంది విన్సెంట్, వీరబాబు, కార్మల్ ఉన్నారు.

భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలి

నీటినిల్వ గుంతకు మార్కింగ్ వేస్తున్న ఏపీవో

అల్లాదుర్గం, జూలై 26: రైతులు భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలని టేక్మాల్ ఏపీవో పౌలు అన్నారు. మండలంలోని హసన్ మహ్మద్‌పల్లిలో నీటి నిల్వ గుంతల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చారు. కరువు నివారణ, భూగర్భ జలాలు పెంచేందుకు రైతులు తమ పొలాల వద్ద నీటి నిల్వ గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టీఏ శశికల, ఎఫ్ఏ మోతీలాల్, రైతులు పాల్గొన్నారు.

ర్యాలమడుగులో మిషన్ శక్తి

మెదక్‌రూరల్, జూలై 26: మండలంలోని ర్యాలమడుగు న్యాయసేవాధికార సంస్థ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మిషన్ శక్తి వంద రోజుల కార్యక్రమాని శుక్రవారం నిర్వహించారు. బాలలహక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, గృహహింస, వరకట్న వేధింపులు తదతర అంశాలపై అవగాహన కల్పించారు.

వెల్దుర్తి ఎంపీడీవోగా ఉమాదేవి

వెల్దుర్తి, జూలై 26: వెల్దుర్తి ఎంపీడీవోగా ఉమాదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె సిద్దిపేట జిల్లా దుబ్బాక ఎంపీడీవోగా విధులు నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో విఘ్నేశ్వర్ నుంచి బాధ్యతలు చేపట్టారు.

అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్‌రూరల్, జూలై 26: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మజీ తెలిపారు. మండలంలోని మక్తభూపతిపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతలు చేశారు. రెండున్నరేండ్లలోపు పిల్లలను కేంద్రాల్లో చేర్పించాలన్నారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులు, బాలింతలు, సంతులిత ఆహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మాధవి, జయంతి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ వెంకట్, అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, అఖిలా ఉన్నారు.

మధ్యాహ్న వంటల్లో శుభ్రత పాటించాలి

కొల్చారం, జూలై 26: పాఠశాలల్లో మధ్యాహ్న వంటల్లో శుభ్రత పాటించాలని ఎంఈవో నీలకంఠం అన్నారు. అంసానిపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు శాతం, రికార్డులు పరిశీలించారు. మండల నోడల్ అధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు గీతాదేవి, సీఆర్పీలు శ్రీనివాస్, సాయికుమార్ ఉన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో స్టాక్ బోర్డు తప్పనిసరి

చండూర్ చౌరస్తాలో ఫర్టిలైజర్ షాపులో రికార్డులు పరిశీలిస్తున్న ఏడీఏ పుణ్యవతి

చిలిపిచెడ్, జూలై 26: ప్రతి ఫర్టిలైజర్ షాపులో స్టాక్ బోర్డు తప్పనిసరిగా ఉండాలని కౌడిపల్లి డివిజన్ ఏడీఏ పుణ్యవతి అన్నారు. శుక్రవారం మండలంలోని చండూర్ చౌరస్తాలో ఉన్న వెంకటేశ్వర ఫర్టిలైజరు షాపును తనిఖీ చేసి, విత్తనాల శాంపిల్స్, రికార్డులను పరిశీలించారు. ఏడీఏ మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు కొనేటప్పుడు ప్రతి రైతుకు రసీదు ఇవ్వాలన్నారు. అనుమతి లేని, నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మకూడదన్నారు. అమ్మితే పీడీ యాక్ట్ చట్టం కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఏవో బాల్‌రెడ్డి, ఏఈవో భూపాల్, రమ్య, యజమని వెంకటేశం ఉన్నారు.

వ్యవసాయ అనుబంధ వృత్తులపై అవగాహన

రామాయంపేట, జూలై 26: విద్యార్థులకు వ్యవసాయ అనుబంధ వృత్తులు, పనిముట్లపై చిత్రపటాలతో అవగాహన కల్పించినట్లు మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అంతుల్‌జమాల్ ఆస్మా అన్నారు. శుక్రవారం స్కిల్స్ డెవలప్‌మెంట్ అండ్ డిజిటల్ ఇన్సియేటెడ్ దినోత్సవంలో భాగంగా విద్యార్థుల కోసం డిజిటల్ విద్యపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మాడల్ స్కూల్లో ఒకేషనల్ గ్రూప్‌నకు చెందిన 200 మంది విద్యార్థులకు కంప్యూటర్‌లో శిక్షణ, డిజిటల్ విద్యను అలవర్చుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యతను పెంపొందించేందుకు కృషి చేస్తున్నమన్నారు.

వ్యవసాయ అనుబంధ వృత్తులు పనిముట్లపై విద్యార్థులకు అవగాహన, పనిముట్ల చిత్రపటాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నేడు కేంద్రమంత్రి రాక

మెదక్ మున్సిపాలిటీ, జూలై 26: నేడు కేంద్ర మంత్రి రామదాస్ అథవాలే మెదక్ రానున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎమ్ఎల్ఎన్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 కేంద్ర వార్షిక బడ్జెట్‌పై బీజేపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడనున్నట్లు తెలిపారు.

చెట్టుకు ఢీకొని వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, జూలై 26: ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని టి.మాందాపూర్ శివారులో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం .. టి.మాందాపూర్‌కు చెందిన పుట్టి రవి(40) తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా గ్రామ శివారులోని సబ్‌స్టేషన్ వద్ద బైకు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొట్టాడు దీంతో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుడికి భార్య సంధ్య, ముగ్గురు కుమారులున్నారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

చెరువుకు గండి ...స్పందించి పూడ్చి వేసిన అధికారులు

పాపన్నపేట జూలై26: మండల పరిధిలోని యూసుప్‌పేట పెద్ద చెరువుకు శుక్రవారం గండి పడింది,అటుగా వెళ్లిన స్థానికులు గమనించి అప్రమతమైన వెంటనే ఇరిగేషన్ అధికారులకు తెలిపారు. స్పందించిన ఏఈ విజయ్ కుమార్ వెంటనే అక్కడికి చెరుకుని జేసిబీ తెప్పించి గ్రామస్తులతో కలిసి గండిని మట్టి వేసి మొత్తం పూడ్చివేశారు. దీనితో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మల్లారెడ్డి

చిన్నశంకరంపేట, జూలై 26: రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూరారం గ్రామానికి చెందిన మల్లారెడ్డి నియామకమయ్యారు. శుక్రవారం వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల్ రెడ్డి, మల్లారెడ్డికి నియామక పత్రం అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WATER PROOFING

★ Roof & Wall Crack Filling, Water Proofing Coatings, New & Old Bhathrooms Leakages, Water Tank & Sump Leakages, Rain Coat & Pest Control, Slab & Beems Injection Work, 10 years Waranty. Call: 9010425273, 8121425273.

NT-326124

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సమస్త ప్రజలకు నా క్లయింట్ శ్రీమతి ఏ. తులసి లత భర్త ఏ. జీతేందర్‌రావు నివాసం: 302 ఏ, ఉషా అరుణ్ అపార్ట్‌మెంట్, రోడ్ నం. 13, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 ఫోన్ నం. 7738994589 తరపున తెలియజేయునది ఏమనగా శ్రీమతి గంగూమళ్ల శకుంతల భర్త గంగూమళ్ల బక్క రెడ్డి, గృహిణి, వయస్సు 89 సంవత్సరములు, నివాసం: ఇంటి నంబరు 4-8, యాపహూర్ గ్రామం తూప్రాన్ మండలం, జిల్లా మెదక్, తెలంగాణకు సంబంధించిన వ్యవసాయ భూమి అనువంశికమ ద్వారా సంక్రమించిన సర్వే నంబరు 536/అ విస్తీర్ణం 0.10 గుంటలు సర్వే నంబరు 537/అ విస్తీర్ణం 0.12 గుంటలు మరియు సర్వే నంబరు 543 విస్తీర్ణం 0.25 గుంటలు పూర్తి విస్తీర్ణం ఏ. 1.07 గుంటలు భూమి పాస్ బుక్ నంబరు T08190110370 భాతా నంబరు 602 ప్రకారం తూప్రాన్ తహసీల్దార్ ద్వారా సంక్రమించిన భూమిని నా క్లయింట్ శ్రీమతి ఏ. తులసి లత భర్త ఏ. జీతేందర్ రావు, వయస్సు 63 సంవత్సరాలు, గృహిణి, హైదరాబాద్ వాస్తవ్యులు కొనుగోలు చేయటానికి పెద్ద మొత్తంలో బయానా చెల్లించి ఒప్పంద పత్రం వ్రాసుకున్నారు కావున జట్టి విక్రయం పై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలు, క్లెయిములు లేదా ఆక్షేపణలు ఉన్నట్లయితే ఈ ప్రకటన వెలువడిన వెంటనే 5 దినములలో సరి అయిన సాక్ష్యాధార దస్తావేజులతో కొనుగోలుదారుయగు నాక్లయింట్‌ను సంప్రదించగలరు. నిర్ణీత గడువు ముగిసిన తర్వాత ఎటువంటి అభ్యంతరాలు, క్లెయిములు, ఆక్షేపణలు లేవని భావించి కొనుగోలుదారు ఆస్తిని రిజిస్టర్ చేయించుకోగలరు. ఆ తరువాత అభ్యంతరాలు, క్లెయిమ్‌లు, ఆక్షేపణలు పరిగణించబడవని పత్రికా ముఖముగా తెలియచేయడమైనది. **షెడ్యూల్ ఆస్తి:** యాపహూర్ గ్రామం తూప్రాన్ మండలం, జిల్లా మెదక్ తెలంగాణకు సంబంధించిన క్రింది వ్యవసాయ భూములు. సర్వే నంబర్ 536అ, 537అ, హద్దులు: ఉత్తరం: బి. సంజీవ గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఎస్. సత్యపాల్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, తూర్పు: వి.నవీన్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, పడమర: ముకెరయాదమ్మ గారి వ్యవసాయ భూమి. సర్వే నంబర్ 543: హద్దులు: ఉత్తరం: వి.నవీన్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, దక్షిణం: ఎస్. సత్యపాల్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, తూర్పు: జి. సంతోష్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, పడమర: ఎస్. సత్యపాల్ రెడ్డి గారి వ్యవసాయ భూమి.

సం/- **బి. శుభకరణ్,** న్యాయవాది
ఇం.నం. 5-11-95/3, ప్రియదర్శిని నగర్
నిర్మల్, తెలంగాణ. సెల్ : 9908099362